ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -128 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 20 ఆగస్టు 2025

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు...
## ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

భారత వాయుసేనలో ఒక శకం ముగింపు..

చివరిసారిగా గాల్లోకి మిగ్-21

సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్

1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం

ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు

తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు




2లో.

## ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు

భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ



2లో.


# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

### సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష

-గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి

ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది

మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం చంద్రబాబు





**అమరావతి,ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. మిగతాది 2లో...

### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి

ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా

ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి

2లో.



కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

2లో.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు

పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

### యూరియా కోటా విడుదల చేయండి

### కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్,ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. మిగతాది 2లో...



## సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు



- అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం
- వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం
- హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు-చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుమిగతాది 2లో...

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

2లో.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది.

జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్,**ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.

కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

న్యూఢిల్లీ**ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

న్యూఢిలీ**ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్-21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది. యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు1971 భారత్-పాక్ యుద్ధంలో మిగ్-21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్-86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు.

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తత తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-



కున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తత తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

### ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

న్యూఢిల్లీ,**ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

**(మొదటి పేజి తరువాయి)**

అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్దాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రోజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,**ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్దీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 20 ఆగస్టు 2025

# రిపబ్లిక్ న్యూస్ కథనానికి స్పందన..

**దీనస్థితిలోని దంపతులకు చేయూత - కండ్లు లేని భర్త భార్య ఆవేదన తో నిత్యావసర సరుకులు.**

**ఎమ్మెల్యే సహకారంతో పునరావాసానికి కృషి -గ్రామ పెద్దలు,నాయకులు**




**యాలాల ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)** ఇల్లు కూలిపోయి దీనవస్థితిలో ఉన్న కళ్ళు లేని భర్త, భార్య ఆవేదన ... ఎక్కడ ఉండాలి!! అని రిపబ్లిక్ న్యూస్ కథనానికి నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించారు.వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోవిందరావుపేటలో భారీ వర్షానికి ఇల్లు కూలిపోయి దీనస్థితిలో ఉన్న భర్త, భార్య ఆవేదన రిపబ్లిక్ న్యూస్ లో ప్రచురితమయింది. ఇది తెలుసుకున్న గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం తో ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి , దంపతులకు ఒక నెల సరిపడే నిత్యావసర సరుకులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అదేవిధంగా వచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వారికి ఆశ్రయం కలిపించే విదంగా ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామని హామీ యిచ్చారు.దింతో కళ్ళు లేని నజీర్ భార్య ఫకురా బేగం మీడియా ప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్పందన..


ప్రజా రిపబ్లిక్
www.prajarepublic.com
19 Aug 2025 - Page 6
ఎక్కడుండాలి...!!
వర్షానికి కూలిన ఇల్లు...
తప్పిన ప్రమాదం...
కళ్లు లేని భర్త పెన్షన్ తో జీవనం...
పునరావాసం కల్పించండి.
కళ్ళు లేని భర్త భార్య ఆవేదన..
వికారాబాద్ జిల్లా యాలాల మండలం గ్రామ పంచాయితీ లో ఇది పరిస్థితి...
యాలాల ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)


## వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

**బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేత**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని 30 వార్డు బెండపెల్లిలో రెండు ఇండ్లు కూలిపోయాయి. ఇంటి యజమానులు ఎండి.అమిరుద్దీన్, ఎండి లతీఫ్ లు అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. కూలిపోయిన ఇండ్లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం స్థానిక తహసిల్దార్ కృష్ణచైతన్య, కమిషనర్ రవీందర్ లతో కలిసి సందర్శించి, బాధితులకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని, ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయం కింద 01 లక్ష 20 వేల రూపాయలు అందజేయాలని తహసిల్దార్, కమిషనర్ లను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే ఇళ్లల్లో నుండి బయటకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన కల్లెడ రాధా భర్త నరేష్ కు 25,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంబటి రాధాకృష్ణ, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ముద్రకొల అనిల్, గ్రామ యూత్ అధ్యక్షుడు మనత్తుల మహిపాల్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, కోరుట్ల మండల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 7,508,700/- డెబ్బై ఐదు లక్షల ఎనిమిది వేల ఏడువందల రూపాయల విలువగల 75 కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దరిశెట్టి రాజేశ్, బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఫహీం, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ ధినోత్సవ వేడుకలు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ ధినోత్సవం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు అన్నదానం నిర్వహించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కెమెరా క్లబ్ అధ్యక్షులు తడుక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భారతాల నరేందర్, కోశాధికారి నారవేణి విజయ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అల్లె ఆనంద్, అలువాల శంకర్, చలిగంటి వినోద్ కుమార్, శీకారి దత్తు, ఆడెపు శ్యామ్, గంగుల రాజశేఖర్, రుద్ర అజయ్, సొరుపాక రవి, నల్ల శివ, బండ్ల సురేష్, సాయి కృష్ణ, గణేష్, సందీప్, భాను, అరవింద్, రామకృష్ణ, రాము, సత్యం, శేఖర్, శ్రీనివాస్, రాజు, ప్రతాప్, సోహెబ్, మహేష్, రిషి తదితర కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మామిడాల శంకరయ్య మృతి చెందగా, మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శంకరయ్య మృతదేహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కృష్ణారావు వెంట మాజీ జెడ్పిటిసి సౌళ్ల భీమయ్య, సంఘనభట్ల దినేష్, హరీష్, మాజీ ఉపసర్పంచ్ బొడ్ల శ్రీనివాస్, ప్రకాష్, నాగయ్య, సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రాజు తదితరులు ఉన్నారు.

## అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు



**శాంతిపురం ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు గారికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు కుల సంఘ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ శ్రేణులు అందరూ కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శాంతిపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకులు. పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యను శాంతిపురం నడిపిన ఉన్న తెలుగుదేశం కార్యాలయం వద్దకు చేరుకొని ఘనంగా పుట్టినరోజులు నిర్వహించడం జరిగింది ఇంతమంది దగ్గర గౌరవం ప్రేమ అభిమానాలు సంపాదించుకున్న విశ్వనాథ నాయుడు గారిని నిజమైన అధ్యక్షుడు అంటే ఇలా ఉండాలి అంటూ కొంతమంది అతనిని కొనియాడారుఅక్కడికి వచ్చిన వారందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అతనిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది.

## శిథిలావస్తుకు చేరిన ఎన్.ఎ.సి సంస్థ భవనంను పరిశీలించిన జిఎంఆర్ టీం సభ్యులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న ఎన్ఎసి సంస్థ భవనంలో చాలామంది విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ పొందడానికి వస్తున్నారు అదేవిధంగా ఆ భవనంలో కుట్టు మిషన్ నేర్చుకోవడానికి మహిళలు కూడా రావడం జరుగుతుంది ఆ భవనం కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా భవనం శిథిలావస్తుకు చేరింది దయచేసి అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను తీరుస్తారని కోరుకుంటున్నాము ఇందులో ఎన్ఎసి సెంటర్ ఇన్చార్జి నగేష్ సార్, జైపాల్ సార్, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్, 8వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం,భీమ్ఆర్మీ నియోజకవర్గం అధ్యక్షులు అనుముల తుకారాం,గోపాల్, విజయ్ కుమార్,కిష్టయ్య, వినోద్ తదితరులు ఉన్నారు


## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి - దేవేందర్ రావు, సీఐ చెన్నూరు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** ఈ నెల 25న లయన్స్ క్లబ్ అధ్యర్యంలో చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరం గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత కొంతకాలంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి ఆపరేషన్లు, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు హర్షనీయమని, కొత్తబస్టాండు సమీపంలో గల పడమటింటి కృష్ణమూర్తి ఫంక్షన్ హాలులో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని భాదితులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ దేవేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సుబ్బారావు, శ్యాం పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుగుపురం వెంకటేశ్వర్, చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, ఐ క్యాంపు చైర్పర్సన్ లయన్ బెల్లంపల్లి నాగరాజా గౌడ్, కో చైర్ పర్సన్ లయన్ మాదాసు కిష్టయ్య, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కట్ట సదానందం, ఎన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతలు లేకుండా క్లినిక్కులు నడుపుతున్నారు

**శాంతిపురం మండలం శివరా మాపురం పంచాయతీ గట్లూరు గ్రామం నకిలీ డాక్టర్ సెల్వరాజ్ మీద తగిన చర్యలు**




**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19** శాంతిపురం మెడికల్ ఆఫీసర్ కు తెలియజేయడం, గట్టూరు గ్రామంలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్ సెల్వరాజ్, మీద వెంటనే కఠినమైన చర్యలు తీసుకుంటూ ఆ క్లినిక్ ని మూసివేయాలని కోరుకుంటున్నాము ప్రజలకువైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే నకిలీ డాక్టర్లు,కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎం అండ్ హెచ్మ శాంతిపురం మెడికల్ పరిశీలించాలి. అర్హత లేకుండా క్లినిక్ నిర్వహి స్తున్న ఆర్ఎంపీని క్లినిక్,హెచ్చరించారు. శాంతిపురం మెడికల్ ఆఫీసర్ పరిశీలించాలి సరిహద్దు ప్రాంతాల్లో వీర్నమల్లకు చెందిన సెల్వరాజ్, ఆర్ఎంపీ లు చెలామణి అవుతున్నారని చెప్పారు. వారి వద్ద వైద్యం చేయించుకోరాదని స్థానికులకు సూచిం చారు. అలాంటి వారిపై సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఎంపీలు ప్రథమఆర్ఎంపీతో మా వైద్యశాలను తనిఖీ చేస్తున్న చేయాలని కోరుకుంటున్నానుడ్రెస్సింగ్ మాత్రమే చేయాలని చెప్పారు. సెలూన్లు ఎక్కించడం, శస్త్ర చికిత్సలు చేయడం వంటివి చేయరాదని పేర్కొన్నారు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎక్మాయి మాజీ సర్పంచ్ శామప్ప**






టిపీసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి అభివాధం చేస్తున్న అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ ఆగష్టు 19 (రిపబ్లిక్ న్యూస్)** బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ శామప్ప, దాదాపు 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పీఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సమక్షంలో గాంధీ భవన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, మండల నాయకులు శంకరప్ప, గ్రామ నాయకులు సాయి రెడ్డి, నర్సింలు, మంజునాథ్, దుస్యాంత్ రెడ్డి, అర్జున్ తదితరులు ఉన్నారు.

## తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు.

**రూ.15 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్**




మీడియాకు వివరాలు తెలియజేస్తున్న ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్




ఏసీబీకి పట్టు బడ్డ..బి. రమేష్

**తాండూరు ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి. రూ. 15 వేల రూపాయల లంచం తీసుకుంటూ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ బి.రమేష్ కుమార్ పట్టుబడ్డాడు.
రంగారెడ్డి జిల్లా ఎసిబి డిఎస్పి ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 26లో గల ప్లాట్ నెంబర్ 6లో ఉన్న రేకుల షెడ్డు కు ఇంటి నెంబర్ కేటాయించడం కోసం ఓ వ్యక్తి మున్సిపల్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకున్నాడు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ ఇంటి నంబర్ కేటాయించాలంటే రూ 15 ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ వ్యక్తి ఏసీబీని ఆశ్రయించడంతో బాధితుడు సీనియర్ అసిస్టెంట్ రమేష్ కు రూ.15,000/- రూపాయలు లంచం ఇస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు రమేష్ పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఎవరైనా లంచం అడిగినా తీసుకున్న టోల్ ఫ్రీ నెంబర్ లేదా వాట్సాప్ నంబర్ 94404461106 గాని సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# జూటూరు వారి ఓణీల వేడుక









**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ పరిధిలో ఉన్న ఇందిరా గాంధీ నగర్ లో మంగళవారం కీ.శే చిన్న నల్లమ్మ కీ.శే పెద్ద ఓబులేసు మనవరాలు అయిన జూటూరు వర్ష ఓణిల వేడుకను ఘనంగా నిర్వహించారు.లంగా ఓణీతో అమ్మాయిని కుందనపు బొమ్మలా ముస్తాబు చేశారు. అనంతరం అమ్మాయికి అలంకరించిన కమ్మలు, ముక్కుపుడక, మెడలో బంగారు ఆభరణాలను ధరింప చేసి వేదికపై కూర్చోబెట్టారు. కుటుంబ సభ్యులు బంధువులు అమ్మాయిపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇందిరా నగర్ లో నివాసం ఉన్న తల్లి జయమ్మ తండ్రి నారాయణ వారి కుమారుడు మారుతి కోడలు అమల వారి గారాల పట్టి జూటూరు వర్ష ఓణీల వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, ఆహ్వానించిన అతిథులతో కలిసి వేదికపై ప్రత్యేకంగా అలంకరణ చేసిన కుర్చీలో కూర్చుని ఉన్న అమ్మాయికి బహుమతులను ఇచ్చి వారు ఆశీర్వాదం అందజేశారు. ఆధునిక ఓణీల వేడుకలో

పూజ, సాంప్రదాయ పద్ధతులుగా పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పళ్ళు, చీరలు మొదలైనవి వేదికపై ఏర్పాటు చేసి జూటూరు వారి వేడుకలు అందరికీ గుర్తుండి పోయేలా కన్నుల పండుగగా ఓణిల వేడుకను జరుపుకున్నారు. వేడుకలో రామాంజనేయులు, ఆదిలక్ష్మి, ప్రవల్లిక, జశ్వంత్, వెన్నెల, మేడిమి కుళ్ళాయప్ప, ముత్యాలు, రమేష్, ఉప్పరపల్లి శీన, మంజు, రమేష్,





శివమ్మ, లక్ష్మన్న, శివ, బుక్కచెర్ల జ్యోతి తదితరులు ఉన్నారు. వేడుకలో అతిథులకు శాకాహార మరియు మాంసాహార భోజనాలను ఏర్పాటు చేశారు. బంధువులకు, అతిథులకు జూటూరు వారి వేడుక గుర్తుగా వివిధ రకాల బహుమతులను అందజేశారు.

# అనారోగ్యంతో జఫరుల్లా ఖాన్ మృతి

## నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన పరిటాల సునీతమ్మ



**శ్రీ సత్యసాయి,పెనుకొండ, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వీరాభిమాని జఫరుల్లా ఖాన్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘన నివాళు లర్పించారు. జఫరుల్లా ఖాన్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం ఉదయం ఎమ్మెల్యే సునీత పెనుకొండకు వెళ్ళి జఫరుల్లా ఖాన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జఫరుల్లా ఖాన్ కు పరిటాల రవితో పాటు తమ కుటుంబంతో ఉన్న అనుబంధం గురించి గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ కార్యవర్గ సభ్యుడిగా, పెనుకొండ నియోజకవర్గంలోని ఇస్లాపురం సింగిల్ విండో సొసైటీకి రెండుసార్లు అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడిగా అనేక సేవలందించారన్నారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీతో పాటు తమకు కూడా తీరని లోటని ఎమ్మెల్యే సునీతమ్మ అన్నారు.

# కుక్కల సమస్యకు పరిష్కారం చూపండి

## నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సిడిఎంఏ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందించారు.నగర పర్యటనకు విచ్చేసిన సిడిఎంఏ సంపత్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందువల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో డంపింగ్ యార్డ్ లో ప్రత్యేకంగా కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించి నియంత్రణ చర్యలు చేపట్టామని కొన్ని కారణాల వల్ల ప్రస్తుతం ఆ పక్రియ ఆగిపోవడంతో నగరంలో కుక్కల బెడద అధికమవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో సభ దృష్టికి తీసుకువచ్చారని,కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని మేయర్ వసీం కోరారు. మేయర్ వెంట కార్పొరేటర్లు శ్రీనివాసులు, ఇషాక్, కమల్ భూషణ్, వైసీపీ నాయకులు చింతకుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు పై కొడవలితో దాడి చేసిన తండ్రి







**పుంగనూరు ప్రతినిధి 19 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం, పెద్దకొండామర్రి గ్రామంలో మంగళవారం దాడి జరిగింది. బాధితుల వివరాల ప్రకారం అంజప్ప ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, ఇదే విషయమై తండ్రిని తన కుమారుడు విజయ్ కుమార్ నిలదీశాడు. ఆవేశంతో తండ్రి కుమారుడుపై వేటగాడు వాళ్ళతో దాడి చేశాడు. అడ్డుకున్న కుమార్తె అమరావతి, అల్లుడు వెంకటరమకు సైతం గాయాలు అయినాయి. వారని 108 వాహనం ద్వారా పుంగనూరు ఏరియా ఆసుపత్రిక తరలించారు .

# చెరువులను కృష్ణాజలాలతో నింపండి

## నది పరివాహక ప్రాంతంలో అక్రమ కట్టడాలను తొలగించండి -సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** వర్షాకాలం సీజన్లో వీలైనంత ఎక్కువగా హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలతో అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సాగునీటి సంఘం అధ్యక్షులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇరిగేషన్ అధికారులు సాగునీటి సంఘం అధ్యక్షులతో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ఈ వర్షాకాలపు సీజన్ లో అన్ని చెరువు గట్లను పటిష్టం చేసుకోవాలని సూచించారు. అనంతరం గట్లు మరమ్మత్తులు చేపట్టి హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలను వీలైనంత ఎక్కువగా చెరువులను నీటితో నింపాలని సూచించారు. అదేవిధంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ శత జయంతోత్సవాలు సమీపిస్తున్నాయని పుట్టపర్తి చిత్రావతి నది పరివాహక



ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతాల్లో ఆక్రమించిన అక్రమ కట్టడాలను హైకోర్టు ఉత్తర్వులు మేరకు పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బాబా జయంతోత్సవాలకు చిత్రావతి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం చత్రపతి పరివాహక ప్రాంతంలో వారి సహకారంతో



చేపట్టిన కూడా చిల్డ్రన్స్ పార్కు, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని , క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నాణ్యతగా చేపట్టే విధంగా పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు గంగాధర్ ,జమున భాయ్ , సుధాకర్ రాజు, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల సాగునీటి సంఘం అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం నందు విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు తిప్పారెడ్డి పల్లె గ్రామస్తులు క్రీ.శే.లు ఉమ్మడి నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు 11 వ వర్ధంతి సందర్భంగా భార్య ఉమ్మడి పు ష్పావతి కుమార్తెలు సరళా దేవి,రమాదేవి, శ్రీవాణి, శోభారాణి,సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ... పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, సదాశివ లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డకనబడుటలేదు

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19**





కుప్పం మండలం, జరుగు గ్రామానికి చెందినటువంటి చంద్రలేఖ వయసు 28 సంవత్సరాలు అను ఆమె గత మూడు రోజుల నుంచి కనబడుటలేదు. ఆమె తన పది నెలల వయస్సు గల చిన్న బాబుని తీసుకుని ఇంటి నుండి వెళ్లిపోయింది, ఈవిడ గురించి ఏమైనా సమాచారం తెలిసిన ఎడల కుప్పం పోలీసువారికి సమాచారం ఇవ్వగలరు

.ఇన్స్పెక్టర్ కుప్పం 9440900733 ఎస్సై కుప్పం 8074927671, 9000390519

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజలెన్స్ ఆకస్మిక దాడులు

**అనంతపురం క్రైమ్, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్)** పి డి ఎస్ బియ్యం అక్రమ నిల్వ, అక్రమ రవాణా పై విజిలెన్స్ అండ్ ఎం ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రాంతీయ నిఘా అధికారి వై.బి.పి.టి.ఏ. ప్రసాద్ ఆదేశాల మేరకురెవెన్యూ అధికారులతో కలిసి రెండు వేరు వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వ మరియు అక్రమ రవాణా చేస్తున్న మొత్తం 82 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యాన్ని మరియు రెండు ఆటో లను సీజ్ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని పాముదాయి గ్రామంలో బలిజ రామకృష్ణకు చెందిన ఒక రేకుల షెడ్డు లో అక్రమంగా నిల్వ ఉంచిన 34 క్వింటాళ్ళ (73 బస్తాల) స్టోర్ (పీడీఎస్) బియ్యాన్ని ఏపి02-టిహెచ్-0096 నెంబర్ గల అప్పి ఆటోను జప్తు చేసి రెవెన్యూ అధికారి సి.ఎస్.డి.టి.కి స్వాధీనపరచారు. అనంతరం నిందితులైన




బియ్యం వ్యాపారి బి. మాధవి, షేక్ షామీర్,పారిపోయిన వ్యక్తి ఆటో యజమాని సాకే రామయ్య లపై స్థానిక పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలం, రొటరీపురం క్రాస్ వద్ద వాహన తనిఖీ యందు అక్రమ రవాణా చేయుచున్న 7 క్వింటాళ్ళ (14 బస్తాల) స్టోరు బియ్యంను, ఏపి02-టిసి-3099 నెంబర్ గల అప్పీ ఆటోను సీజ్ చేసి స్థానిక రెవిన్యూ అధికారి అయిన సి.ఎస్.డి.టి.కి స్వాధీనపరచారు. నిందితులైన బియ్యం వ్యాపారి సత్రశాల తరుణ్ తేజ,ఆటో డ్రైవరు చాకలి నాగేంద్ర, సహాయకారి కంసల వేణుగోపాల్ లపై స్థానిక పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంను అక్రమంగా సేకరించడం, నిల్వ ఉంచడం, ఇతర ప్రదేశాలకు తరలించి వ్యాపారం చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ వి, ఈ ఓ వై.బి.పి.టి.ఏ. ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు జి. గోపాలుడు, ఎస్. నరేంద్ర భూపతి,డి సి టి ఓ బి. సురేష్ కుమార్, సి ఎస్ డి టి లు బి. మహబూబ్ బాష, అనంతపురము రూరల్ మండలం సి. జ్యోతి, బుక్కరాయసముద్రం ఎం. హనుమంతు, వి.ఆర్.ఓ పాముదాయి గ్రామం , విజలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

## జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.మంగళవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం నందు విద్యాలయ మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడ్జెట్, అడ్మిషన్లు, సిబ్బందికి జీతాలు, స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి.. తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతన్నారు. సెప్టెంబర్ 2న జరగబోయే పరీక్షలకు ముందు అంటే.. రేపటి నుండి పేరెంట్ టీచర్స్ మీట్ ను సమర్ధవంతంగా నిర్వహించాలని పిటిఎం ద్వారా విద్యార్థుల చదువు స్థితిగతులు,విద్యార్థుల సిలబస్, పరీక్షల టైం టేబుల్, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా తెలియచేయాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో ఏ విధంగా బలోపేతం కావాలి, అనే అంశాలను స్పష్టంగా తెలియజేసి, తల్లిదండ్రుల సహకారంతో పరిష్కార మార్గాలను సూచించాలని కలెక్టర్ అన్నారు. తరచుగా పేరెంట్ టీచర్స్ మీట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థుల పఠన సామర్థ్యాలు, లోపాలు, మెరుగుదల మార్గాల గురించి తల్లిదండ్రులకూ అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితేనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందన్నారు.

అలాగే విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతుల ద్వారా భోదించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతిపై వ్యక్తిగత శ్రద్ధ



చూపించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి తన ద్వారా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమీషనర్ కు ఉత్తరం పంపించాలన్నారు. ప్రార్థనా మైదానాన్ని కాంక్రీట్ సిమెంట్ తో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల వేచి ఉండడానికి బస్ షెల్టర్, స్పీడ్ బ్రేకర్స్, క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాసిన్ డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ సంజీవయ్య, కృష్టప్ప, నాగరాజు,శశికళ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మీరు వికలాంగుల పింఛన్లకు అనర్హులు అని నోటీసులు ఇవ్వడం సరైనది కాదు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం ఓర్వకల్లు ఎంపీడీవో కార్యాలయం ముందు వికలాంగుల పింఛన్లను పునర్దించాలని నిరసన కార్యక్రమం చేపట్టి వెంకటరామయ్య పరిపాలన అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ ఆగస్టు 18 న మీరు వికలాంగుల పెన్షన్లకు అనర్హులని గ్రామపంచాయతీ అధికారులు వికలాంగుల ఇండ్ల వద్దకు పోయి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అయిన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు గత 20 సంవత్సరాల నుండి పింఛన్లు వస్తున్న వికలాంగులకు కూడా నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు ప్రతి ఒక్కరికి గతంలో డాక్టర్ల ద్వారా 95% నుండి 75% శాతం వరకు సర్టిఫికెట్లు పొందిన వారేనని అన్నారు, ప్రభుత్వం మారితే లేదా డాక్టర్ మారితే వికలాంగుల శాతం తగ్గుతుందా అని అన్నారు, కాల్వ , తిప్పాయపల్లె,కన్న మడుకల,శకునాల గ్రామానికి చెందిన కానగల లల్లి అనే ఆమె పుట్టుకనుండే వికలాంగురాలని ఆమెను చూస్తే మనిసైన వారెవరు నోటీస్ ఇవ్వలని అలాంటి ఆమెకు కూడా నోటీసులు ఇచ్చారని అన్నారు, ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు స్పందించి నోటీసులు ఇచ్చిన వికలాంగులందరికీ పింఛన్లు తీసివేయకుండా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి బాధితులను సమీక్షించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, మద్దిలేటి, నాగన్న, వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య సమస్యలను సమన్వయంతో పరిష్కారించండి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 19(రిపబ్లిక్ న్యూస్)** నగరంలో పారిశుద్ధ్య పనులను సంబంధింత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన 37వ వార్డు శాంతినగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారులపై వర్షపు నీరు నిలవకుండా ఆక్రమణలు తొలగించి కచ్చ కాలువ నిర్మించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారానికి రూ.50 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా నందికొట్కూరు రహదారిన విస్తరణకు సంబంధించి మార్కింగ్, బాధితులకు ఎండార్స్మెంట్ ప్రక్రియలను కమిషనర్ పరిశీలించారు. త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు నోటీసులు






**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 19(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు కల్లూరు తాహసిల్దార్ కార్యాలయం వారు నోటీసులు అందజేశారు ఈమేరకు గత ఆరు సంవత్సరాల నుండి ఎటువంటి ఎలక్షన్లలో పోటీ చేయని రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ కి నోటీసులు అందజేశారు.138 - పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నందు డోర్ నెంబర్ 70 - 125-%డీ%-71, హైవే కల్లూరు టౌన్ 518003.%పార్టీ అధినేత అయిన వేముల సుధాకర్ గారికి నోటీసులు అందజేశారు

## ఆస్పరి మండలం సమస్యలపై
# కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే

**ఆలూరు ౧ ప్రతినిధి ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూల్ లో జిల్లా కలెక్టర్ పి, రంజిత్ భాష కార్యాలయంలో ఆస్పరి మండలం యాట్టకల్లు బ్రిడ్జ్ డ్యామేజ్ అయినందున కలెక్టర్ పి, రంజిత్ భాష కు వినతి పత్రం ఇచ్చిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆస్పరి మండలం యాటకల్లు బ్రిడ్జ్ డ్యామేజ్ అయినందున 10 గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.ఆస్పరి మండలానికి త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉంది అని కలెక్టర్ పి రంజిత్ భాష కు తెలపడం జరిగింది. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు ఫ్రీ ఇసుక అని చెప్పి ఇప్పుడు మాత్రం కూటమి నాయకులు యదేచ్ఛగా ఇసుకను అమ్ముకుంటున్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా ఆగస్టు నెల అంతా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.

**ఈనెలలో స్పెషల్ డ్రైవ్ లు :**
ఆగస్టు 4 వ తేది నుండి ఆగస్టు 10 వరకు.
మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంకెన్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.
491 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఆగస్టు 11%-%17 వరకు .
వేగాన్ని మించి అతి వేగంగా వెళ్లే వాహనాల పై హై స్పీడ్ డ్రైవ్ నిర్వహించారు.
399 ఓవర్ స్పీడ్ కేసులు నమోదు చేశారు.
ఆగస్టు 18%-%24 వరకు .



హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.
ఆగస్టు 25%-%31: ప్రమాదాలకి ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు బ్లాక్ స్పాట్ గుర్తింపు డ్రైవ్ నిర్వహించనున్నారు.
జిల్లా వ్యాప్తంగా ఆయా సి.ఐ లు/ ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారుల పై వాహనాల తనిఖీలు , డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారి పై గట్టి చర్యలు చేపట్టారు.





# జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్

### బాలల, బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే చురుకైన పాత్ర పోషిస్తున్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ను అభినందించిన మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్

**అనంతపురంఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):**
భారత నాణ్యత మండలి' దేశంలోని సర్పంచు లకు ఆన్లైన్లో నిర్వహించే 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో జిల్లా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి గుర్తింపును పొందడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వజ్రకరూరు సర్పంచ్ ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి అభినందనలు తెలియజేశారు.

**ఉత్తమ సర్పంచ్‌గా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా**

క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి ఉత్తమ సర్పంచ్‌గా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా ఎంపికైంది.
ఈ సందర్భంగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా మాట్లాడుతూ... తాను నిత్యం పట్టణంలో ఉన్న పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల తనిఖీకి వెళుతున్నానని తెలిపారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఇంటిగ్రేటెడ్, ఎస్సి బాలికల హాస్టల్స్, మోడల్ స్కూల్ హాస్టల్ ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. సాయంకాలం స్టడీ అవర్స్ ని, మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్నానని, నిత్యం పాఠశాలల్లో, మోడల్ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ బాల్య వివాహాల నష్టాల గురించి, చదువుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు,



అనంతపురం జిల్లా కలెక్టర్
డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పిస్తుంటామని తెలిపారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి సంబంధించి 1:30 నిమిషాల నిడివి గల వీడియో ద్వారా తాము పాల్గొన్న కార్యక్రమాల వివరాలు జులై 31వ తేదీలోపు అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి జూలై మాసానికి సంబంధించి జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు ఫోన్ రావడం జరిగిందన్నారు. మొదటి స్థానంలో జాతీయ స్థాయి పురస్కారం ఎంపికవడం పట్ల 35 వేల రూపాయల బహుమతిని అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా యంత్రాంగం ఇచ్చిన సూచనలతో తాను అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



వజ్రకరూరు సర్పంచ్
ఎం.మోనాలిసా

**జాతీయ స్థాయి గుర్తింపుతో జిల్లా కలెక్టర్, వజ్రకరూరు సర్పంచ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు**

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన "సర్పంచ్ సంవాద్" పోటీలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి జాతీయ స్థాయి గుర్తింపును పొందడంలో ప్రశంసనీయమైన విజయాన్ని సాధించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి ఐఏఎస్ హృదయపూర్వక అభినందలు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, వజ్రకరూరు సర్పంచ్ ను అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ లేఖ పంపించారు. అందులో జిల్లాలో బాలలకు అనుకూలమైన పాలన దిశగా పంచాయతీని మార్గనిర్దేశం చేయడంలో, మద్దతు ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం యొక్క ప్రభావవంతమైన నాయకత్వాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తుందని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ తెలిపారు. నిరంతర మార్గదర్శకత్వం, సమన్వయం ద్వారా, జిల్లా యంత్రాంగం గ్రామంలో బాలలకు అనుకూలమైన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, బాలల విద్య, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికులు, బాల యాచక నిర్మూలన, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ఫిట్‌నెస్, యోగా కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి మిషన్ వాత్సల్య లక్ష్యాలను చురుకుగా ప్రోత్సహిస్తోందని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ మద్దతుతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు జి.ఓ. ఎమ్.ఎస్.ఎన్ఓ.1 (బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీలు) మరియు జి.ఓ.ఎమ్.ఎస్. ఎన్ఓ.31, 39 (బాల్య వివాహాల నివారణ) వంటి కీలకమైన బాలల రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయని, ఇది రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ కృషిని కొనియాడారు. జిల్లాను ఆదర్శవంతమైన బాలల, బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే దార్శనికతకు అనుగుణంగా, బాలల స్నేహపూర్వక కార్యకలాపాలను అమలు చేయడానికి గ్రామాలు, మునిసిపాలిటీలకు మార్గనిర్దేశం చేయడంలో వాటిని బాలల, బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించడానికి కృషి చేయడంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి చురుకైన పాత్ర పోషించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.

# ఓట్ల దొంగతనం పై చిత్తూరులో భారీగా, కాంగ్రెస్ పార్టీ క్యాండిల్ ర్యాలి,

## "ఓట్లు దొంగ గద్దె దిగిపోవాలి " అంటూ మారుమ్రాగిన చిత్తూర్

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 19 ఆగస్టు ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు చిత్తూర్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి ఓట్ల దొంగతనంకి వెతిరేకంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్కి రాయల్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పూతలపట్టు ప్రభాకర్, గంగాధర్ నెల్లూరు డి.రమేష్ బాబు, చంద్రగిరి లోకేష్ రెడ్డి, నగరి సీకే కార్తీక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరదేశి, ఉదయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నరేష్, నగర ఉపాధ్యక్షుడు మధు కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు లోకేష్ బాబు, చిత్తూరు రూరల్ మండల అధ్యక్షుడు నాని,గుడిపాల మండల అధ్యక్షుడు ప్రకాష్, గుడిపాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూర్ణచంద్ర, అలాగే
పార్టీ కార్యకర్తలు నాయకులు అలాగే ఎస్సీ సెల్, బీసీ




సెల్ ,మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్,,%చీూఖ×%, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మండల అధ్యక్షులు అందరు కూడా పాల్గొని విజయవంతం చేశారు,
టిక్కి రాయల్ మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయ కర్తలు, రాష్ట్ర నాయకులు, నగర, పట్టణ, మండల పార్టీ




అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు అందరూ సమిష్టిగా బాధ్యత తీసుకొని తమ తమ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కృషిచేసారూ అన్నారు, కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకున్నారు!

# ప్రతిభావంత విద్యార్థిని 'తలారి ఏంజెలీనా' కు సన్మానం

**ముంబై 19 ఆగష్టు ( రిపబ్లిక్ న్యూస్ ):**

పంద్రాగస్టు 79వ స్వాతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని దాదర్లోని ది ముంబై ఆంధ్రా మహాసభ మరియు జింఖానా ఆధ్వర్యంలో అదే సంస్థ హాల్లో ప్రతిభావంత విద్యార్థులను సన్మానించారు. ప్రతి ఏటా ఈ సంస్థ నగరంలోని పది పన్నెండవ తరగతిలో రాణించిన పిల్లల్ని సత్కరించే అనవాయితీ ఉంది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక శివసేన పార్టీ (యుటిబి) ఎమ్మెల్యే మహేష్ సావంత్ ప్రముఖ అతిథిగా విచ్చేసి విద్యార్థులకు చక్కని విద్యపరమైన మార్గదర్శనం చేశారు. నగరంలోని వివిధ




పాఠశాలలకు చెందిన పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో వడాలలోని ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్ కు చెందిన పన్నెండవ తరగతి ప్రతిభవంత విద్యార్థిని తలారి ఏంజెలీనా (79.50%) కు మెమోటో, ప్రశంసా పత్రం, పుష్పగుచ్చం ఇచ్చి సంస్థ పదాధికారులు వైభవంగా సన్మానించారు. ఈ విద్యార్థిని ముంబైలోని సాయిన్ ప్రతీక్షనగర్ ప్రాంత వాస్తవ్యులు. వీరు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని జాన్కంపేట గ్రామానికి చెందినవారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఉపాధ్యక్షులు తాళ్ళ నరేష్, పి.గంగాధర్, జి.భాస్కర్, టి.శివకుమార్, టీచర్ మచ్చ సుజాత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. చివర్లో పిల్లలకు తల్లీదండ్రులకు తీయ్యటి బోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# అంధకారంలో నందిగామ సి యమ్ రోడ్డు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ లోని సి యం రోడ్డు లోని పోలీస్ స్టేషన్ నుండి శ్రీవిధ్య స్కూలుకు వెళ్లే విధుల్లో రాత్రి 7.30ని.ల నుండి కరెంట్ లేదు రాత్రి పూట కరెంట్ లేకపోవడంతో వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి స్కూళ్ళ నుండి వెళ్లే పిల్లలకు అలాగే పెద్దలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే అసాంగిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. దొంగల భయం ఇలా చాలా ఎదురవుతున్నాయి. కావున ప్రజలు కరెంటు వారికి విన్నవించుకుంటున్నారు రాత్రుళ్ళు వీధిదీపాలు తీయవద్దు అని కోరుతున్నారు.



# చరిత్రకు సాక్ష్యం... ఫోటో..

- ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ
- ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు
- ఏపీపీజేఏ నూతన కమిటీ ఎన్నిక





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 19(రిపబ్లిక్ న్యూస్)**
చరిత్రకు సాక్ష్యం ఫోటో అని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) జయమ్మ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్ నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి డీడీ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కెమెరా కనుకున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది.. నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి అంశం రేపటి తరానికి సాక్షి భూతంగా.. నిలుస్తుందన్నారు. అంతటి అందమైన దృశ్య కావ్యాలను బాధించే వ్యక్తులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. వారు ఎంతో ధైర్య, సాహసాలకు ఒడ్డి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తమ కెమెరాలో బంధించి ప్రపంచానికి అందిస్తున్న యోధులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఫోటో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, ఫోటో జర్నలిస్టులు రఫీ, అంజి, మోహన్ బాబు, శివయ్య శెట్టి, బీవీ రెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీపీజేఏ నూతన జిల్లా కమిటి ఎన్నిక:
ఏపీయూడబ్ల్యూజే కు అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులు గా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా మోహన్ బాబు, సహాయ కార్యదర్శి గా శివయ్య శెట్టి, కోశాధికారి ఎస్ఎన్డీ రఫీ, సభ్యులుగా బీవీ రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేష గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వెనుకబడిన విద్యార్థుల కడుపులు మాడుస్తున్న ఓర్వకల్లు వార్డెన్ ను సస్పెండ్ చేయాలి- విద్యార్థి సంఘాలు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్) :**
మంగళవారం నాడుకర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నందు సాంఘిక సంక్షేకం హాస్టల్ వార్డెన్ సుంకనను తక్షణమే సస్పెండ్ చేయాలి కుళ్ళిపోయిన కూరగాయలతోనే విద్యార్థులకు భోజనం పెడుతున్న అధికారులు పర్యవేక్షణ కడుపులు మాడుస్తున్న విద్యార్థులపక్షాన ఆలోచించవలసిన అవసరం ఉంది అని, ఏ, ఎస్, డబ్ డబ్ల్యూ, ఓ మద్దిలేటి సైతం హెచ్, డబ్ల్యూ, ఓ కు సహకరించిన మద్దిలేటిని కూడా తక్షణమే సస్పెండ్ చేయాలి అని విద్యార్థి సంఘాలు ,కర్నూల్ నగరం నందు జిల్లా సంఘాక సంక్షేమ అధికారిని రాధిక ఛాంబర్ నందు విద్యార్థి సంఘాలు వార్డెన్ ను సస్పెండ్ చేయాలని జిల్లా బి మహేంద్ర బాబు, ఉదయ్, వీరేంద్ర, శేఖర్, అయ్యన్న, శరత్, రాజీవ్, మాల వెంకటేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ అధికారి హాస్టళ్లను తనిఖీలు చేయకుండా కేవలం కుర్చీకి పరిమితం కావడం సిగ్గుచేటని విద్యార్థుల అహంకారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి పర్య వే క్షణం తీరుకుఅద్దం పడుతున్నాయని తక్షణమే వాడెను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పి,డి,ఎఫ్,యుఎస్ ఎఫ్ఐ, ఆర్, వి,ఎఫ్ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పి,ఎస్,యు,డి, ఎస్, యు విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇందుకు తమ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా మంత్రి ఆరా తీశారు. న్యాయ వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## నారా చంద్రబాబు నాయుడు
# రుణం తీర్చుకోలేం అంటున్న కుప్పం ప్రజలు




**శాంతిపురం ఆగస్టు 19 ( రిపబ్లిక్ న్యూస్)**
కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ పనులు ఎప్పుడు పూర్తవును ఎప్పుడు కుప్పంకు మీరు వచ్చినా అని కొన్ని సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం కుప్పంకు నీరు విడుదలయింది చెర్లోపల్లి జలాశయం నుండి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ నుండి కుప్పంకు నీరు విడుదలైంది రోజుకు 40 కిలోమీటర్ల వేగంతో కృష్ణమ్మ జలాలు కుప్పం వైపు పరవళ్ళు తొక్కుతుంది రెండు. మూడు రోజుల్లో పరమ సముద్రం చెరువుకు చేరనున్న కృష్ణమ్మ చలాలు కృష్ణమ్మ జలాలు కుప్పముకు వస్తున్న శుభ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ప్రజలకు సంబరాలు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పిలుపునివ్వడంతో ప్రతి గ్రామంలోనూ కృష్ణమ్మకు స్వాగతం పలకడం కోసం అందరూ సిద్ధమవుతున్నారు కుప్పంకు కృష్ణమ్మ జనాలు వస్తున్నాయి తెలియడంతో అక్కడి ప్రజలకు రైతులకు వారి యొక్క ఆనందం నిక్కీ అంతులేకుండా పోతుంది ప్రతి ఒక్క రైతు ముఖంలోనూ చిరునవ్వు తో పలకరిస్తుంది ప్రజలందరూ మన్యశ్రీ చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు



తెలియజేసుకుంటున్నారు కుప్పం నియోజకవర్గ ప్రజలు అందరూ చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉన్నామని రైతులు తెలియజేశారు

## పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు జూటూరు హకీమ్, ఆరిఫ్ ల నిజాయితీ

### నగదు పోగొట్టుకున్న హరినాథ్ బాబుకు అందజేసిన కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్.




**పాములపాడు ఆగస్టు-19 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులోని, శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదివే హకీమ్, 7వ తరగతి చదువుతున్న ఆరిఫ్ లు తమకు రహదారిపై దొరికిన 46,000/- విలువచేసే ప్రాంసరీ నోటు, 1100/- రూపాయల నగదు, ఆధార్ కార్డు వాటిని పోగొట్టుకున్న కర్నూలు నివసిస్తున్న హరినాథ్ బాబుకు కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్ అందచేశారు. ఆత్మకూరు మండలంలోని, కురుకుంద గ్రామానికి చెందిన హరినాథ్ బాబు కర్నూలులో ఉంటూ పని నిమిత్తం పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామానికి వచ్చినప్పుడు తన దగ్గర ఉన్న నగదు, ప్రామిసరీ నోటు ఆధార్ కార్డు పోగొట్టుకున్నారు. అదే గ్రామంలో హకీమ్,షాదీక్ అనే అన్నదమ్ములు ఇద్దరు రహదారి వెంట వెళ్తూ కింద పడ్డ కవర్ ని తీసుకొని చూడగా 46 వేల రూపాయల ప్రాంసర్ నోటు, 1100/- రూపాయల నగదు, ఆధార్ కార్డు కనిపించాయి. వెంటనే ఆ కవర్ ను ఇంటికి వెళ్లి తమ అమ్మ షాజహాన్ బి కు అందించి దొరికిన విషయాన్ని తెలియజేశారు. కుమారుల నిజాయితీకి మెచ్చుకున్న ఆ మాతృమూర్తి పాఠశాలకు వచ్చి, కరస్పాండెంట్ ఆర్ఎస్ ఆర్. గోపాల్ కి విషయాన్ని తెలియజేశారు. కురుకుంద గ్రామంలో ఉన్న హరినాథ్ బాబుకు ఆ విషయాన్ని తెలియజేసి, స్కూల్ దగ్గరికి పిలిపించి విద్యార్థులకు దొరికిన ప్రాంసరీ నోట్, నగదు, ఆధార్ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా హరినాథ్ బాబు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ కాలంలో కూడా ఇలాంటి విద్యార్థులు ఉండటం వారి నిజాయితీకి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్, ఉపాధ్యాయ బృందం, కురుకుంద భాష, ఇస్మాయిల్,ఖాజా మొహిద్దిన్ తదితరులు విద్యార్థుల నిజాయితీని మెచ్చుకొని అభినందించారు. ప్రతి విద్యార్థి వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు హకీమ్,అధిల్ లను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామం పెద్దలు పాల్గొనడం జరిగింది.ం

## శాంతిపురం మండలం భక్తులుగణేష్ మండపాలుకు పోలీసులు అనుమతి తప్పనిసరి

### -రాళ్ళబుదుగురుఎస్సై నరేష్



**రాళ్ల బుదుగురు రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19**
శాంతిపురం మండలం ఉన్న వంటి భక్తులకు,వినాయక చవితి పండగను పురస్కరించు కొని శాంతిపురం మండల పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలుకు ముందస్తుగా పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాళ్ళబుదుగురు ఎస్సై నరేష్ ముందుగా తెలియజేశారు గణేష్ మండపాలకు ఎక్కడకక్కడ ఏర్పాట్లు చేస్తారని దానికి సంబంధించి ముందస్తుగా పోలీసులకు తెలియజేసి అనుమతులు తీసుకోవాలని అనుమతి లేకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# మహిళలు భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాం


### వారి భద్రత కోసమే శక్తి యాప్
### సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్



**శ్రీ సత్య సాయి క్రైమ్, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహిళలు, బాలికల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ తెలిపారు.బీడుపల్లి సమీపంలో ఉన్న సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం డ్రగ్స్, ర్యాగింగ్, మాదకద్రవ్యాల నిరోధక, డిజిటల్ అరెస్ట్, శక్తి యాప్, సైబర్ మోసాలు, లైంగిక వేధింపుల నుండి రక్షించుకోవడం వంటి వాటిపై ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు
ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. విద్యార్థి దశలో స్నేహం ఎంతో గొప్పదని, కళాశాలలో ఎన్నో విషయాలు నేర్చుకోగలుగుతామన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల వయసు ఎంతో ముఖ్య మైనదని ఆ దశలో విద్యార్థులు చెడు మార్గాల వైపు వెళితే జీవితం చిన్నభిన్నం అవుతుందన్నారు. కళాశాలలో ర్యాగింగ్ చేయడం వల్ల వచ్చే నష్టాలను తెలియ జేయడంతోపాటు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యం క్షీణించడం, మానసిక స్థితి దెబ్బ తినడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం చదువులో వెనుకబాటు భవిష్యత్తు నాశనం కావడం వంటి విషయాలను ఎస్పీ స్పష్టంగా వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి యాప్ మహిళలకు బాలికలకు రక్షణ ఇచ్చే ఒక అస్త్రమని ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం శక్తి యాప్ అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఆపద సమయంలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని (ఎస్ ఓ ఎస్) ఆప్షన్ పై నొక్కితే వెంటనే 10 సెకండ్ల నిడివిగల వీడియో ఆడియో ఆటోమేటిక్ గా రికార్డు అవుతుందని వెంటనే ఘటన స్థలం లొకేషన్ తో సహా పోలీస్ కంట్రోల్ రూమ్ సమాచారం చేరడంతో నిమిషాల వ్యవధిలోనే పోలీసు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారన్నారు24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. శక్తి వాట్సాప్ 7993485111, డయల్ 100, డయల్ 112, చైల్డ్ మ్యారెజెస్ 1098, సైబర్ క్రైమ్ 1930 లపై అవగాహన చేస్తున్నామన్నారు.
డ్రగ్స్ వాడకం విక్రయం లేదా రవాణా చేయడం చట్ట విరుద్ధమని దీనివల్ల కఠినమైన శిక్షలు,జైలు శిక్షలు తప్పవని తెలిపారు.ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడిన ఆకతాయిలకు కౌన్సిలింగ్ తో పాటు కేసులు నమోదు చేస్తున్నామన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలన్నారు.చదువుకున్న విద్యార్థినులు, మహిళలు ట్రాప్ అవుతున్నారన్నారు. అప్రత్తంగా ఉంటూ సమాజానికి అవగాహన కల్పించాలన్నారు.కాలేజీలో ప్రతిచోట హాస్టల్లో సీసీ కెమెరాలు వినియోగించాలని యాజమాన్యంకు సూచించారు. సైబర్ క్రైమ్, ఫేక్ యాప్స్, ఫేక్ కాల్స్ వంటి వాటిపై అందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేగాక కళాశాలలో, పాఠశాలలలో వారియర్స్ ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినులు అడిగిన సందేహాలను జిల్లా ఎస్పీ నివృత్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, కళాశాల చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమచంద్ర రెడ్డి ,సీఐ నోడల్ అధికారి గోపీనాథ్ రెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ మోహన్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు ,ఈగల్ ఇంచార్జ్ శ్రీధర్, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ అశోక్ రెడ్డి, శక్తి టీం, పోలీసు సిబ్బంది, కళాశాల మహిళా విద్యార్థినులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలోని పలు విభాగాలు తనిఖీ

- విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవు
- ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతతో చేయండి
- ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా



**అనంతపురం వైద్యం, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ మెడికల్ కళాశాల నేషనల్ మెడికల్ కమిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్ ల తో కలిసి మెడికల్ కళాశాలలోని పెథాలజీ, మైక్రో బయాలజీ, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ హాజరు పట్టిలను క్షుణ్ణంగా పరిశీలించి అందరూ విధులకు హాజరయ్యారా లేదా, సెలవు చీటీలు పెడుతున్నారా లేదా ఆరా తీశారు. అనంతరం పని మీద బయటకు వెళ్తున్నప్పుడు మూమెంట్ రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరూ బాధ్యతాయుతంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని నిర్వహించాలని కష్టపడి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజల మన్నలను పొందేలా ఉద్యోగం నిర్వహించాలని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల పరిశోధన పత్రాలు కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. డిపార్ట్మెంటులోని లోటుపాట్లను కూడా వీలైనంత త్వరలో వైద్య విద్యాసంచాలకులతో మాట్లాడి అవసరమైనటువంటి సదుపాయాలను కలిగిస్తామని తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్లో పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తం లో నీరు నిల్వ అయ్యిందని అలాగే రైతులకు మెయిన్ కెనాల్ ద్వారా పంట పొలాలకు నీటిని అధికారులతో కలిసి విడుదల చేసి ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,నర్సింహా రెడ్డీ సీడీసీ మాజీ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,శ్రీను పాటిల్ మాజీ సర్పంచ్,మోహన్ రెడ్డీ,జిత్తు రెడ్డీ, జ్ఞానేశ్వర్ పాటిల్,జైరాజ్, పురుషోత్త%శీ%,కృష్ణ,తదితరులు ఉన్నారు.

## బోర్నపెల్లి వంతెనను పరిశీలించి మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్ రూరల్ ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ బోర్నాపల్లి గోదావరి ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారు సందర్శించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ చేపల వేటకు గాని పశువులను మేపుటకు గాని స్థానాలకు గాని వెళ్లకూడదు అని వారికి సూచించారు ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్సారెస్పీ నుండి అధిక మొత్తంలో నీళ్లు రావడం వలన ఇక్కడ గోదావరి ఉధృతి ఎక్కువగా ఉన్నది అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరికీ సూచించారు వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపిరాజు రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొ యాడి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జలంధర్ రెడ్డి భూపతిపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య మరియు డైరెక్టర్ మల్యాల జలపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల సత్యం రామాజీపేట తాజా మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు సంతోష్ సాగర్ రాజీవ్ నాగరాజు శివ కొత్తపేట గంగారెడ్డి పార్టీ పెంద్రం కాశీరాం ఆత్రం మధుకర్ సుమన్ రాంబాబు మల్లేష్ మధు రాహుల్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సైన్స్ ల్యాబ్ ప్రారభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.వారితో పాటు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, తదితర మండలాలకు సంబందించిన ఏ.ఈ.ఓ.లు ఉపాధ్యాయులు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,పండరి రెడ్డీ మాజీ ఎంపీటీసీ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భవితా కేంద్రంలో నేడు దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్ననారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనే మన నారాయణఖేడ్ నియోజకవర్గంకి మోడల్ భవిత సెంటర్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నారాయణఖే నియోజకవర్గాన్ని ఎంపిక చేసినందుకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారీ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు అలాగే ప్రతి ఒక్క విద్యార్థి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు దివ్యాంగుల కోసం సాదర శిబిరం క్యాంపు కోసం సంగారెడ్డి కి వెళ్ళాల్సి వస్తుందని సాదర శిబిరన్నీ నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తదితర మండల ఎంఈఓ లు, దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, అశోక్ రెడ్డి. పి ఎ సి ఎస్ ఛైర్మెన్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ లో సంచార ప్రయోగశాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా వచ్చిన సబ్ కలెక్టర్ ఉమా హారతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ లో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించడానికి సంచార విజ్ఞాన ప్రయోగశాల మంగళవారం ప్రారంభించబడింది. సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ లో ఈ ప్రయోగశాల అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాబోతుంది

### తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు





**వికారాబాద్ జిల్లా ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో ఏ శక్తి అడ్డువచ్చిన బీజేపీ అధికారంలోకి రాబోతుందని, వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరిగా మారుస్తామని తెలంగాణ రాష్ట్ర బీజేపీఅధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని తేజ్ ఫంక్షన్ హాల్లో వికారాబాద్ జిల్లా కార్యకర్తల సమ్మేళన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అనంతగిరి ప్రాంతాన్ని దక్షణ ఊటిగా మారుస్తామని, అనంతపద్మనాభ స్వామి ఆశీస్సులతో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలను బీజేపీ గెలుస్తుందని నమ్మకం ఉందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసింది ఏం లేదని, నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కచ్చితంగా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షునికి బిజెపి నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ఘనంగా సన్మానించారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళ

### ముఖ్య అతిధి౦ రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి

**రాయికల్ పట్టణం. ఆగస్టు 19.( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లారాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ,సమాజం స్వభావాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందని ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, వారు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చని అన్నారు. మండల రెవెన్యూ అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని వారి ద్వారా నే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు ప్రకటించారు. రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు కలిసికట్టుగా కృషి చేసి 2025-26 విద్యాసంవత్సరం లో మండలం లోని అన్ని ప్రాథమిక పాఠశాలల కంటే ఎక్కువగా విద్యార్థుల నమోదు చేశారని ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.జిల్లా స్థాయికి ఎంపికైన 10 ఉత్తమ బోధనోపకరణాలను రూపొందించిన ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు,సర్టిఫికెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు రాజేందర్, మహేష్, ఉషకోల రాము మరియు సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ. రాజేష్. తెలుగు ఉపాధ్యాయుడు చెరుకు మహేశ్వర్ శర్మ. మండలంలోని వివిధ ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

## కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే

### పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల, మెట్పల్లి మున్సిపల్ కార్యాలయాలలో అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ పట్టణలలో రోడ్లు, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని అధికారులను కోరారు. కోరుట్లలో అయిలపూర్ రోడ్డు పూర్తిగా పాడయిందని, రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కొన్ని చోట్ల నీరు సరిగ్గా రావట్లేదని తెలిపారు. అమృత్ సర్ పనులు ఎక్కడి వరకు వచ్చాయని త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. రానున్న వినయకచవితి సందర్భంగా పట్టణాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎలక్ట్రిసిటీ డీఈ మధుసూదన్, ఏ.డిలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కండ్లు లేని నజీర్ ను పరామర్శించిన ఎంపీఓ

### నజీర్ కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా యాలాల ఎంపీఓ యాదయ్య




**యాలాల ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్)**
భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి రోడ్డుమీద పడ్డ కళ్ళు లేని నసీర్ కుటుంబాన్ని యాలాల ఎంపీ ఓ యాదయ్య పరామర్శించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు యాలాల మండలం గోవిందరావుపేటలో అద్దెకుంటున్న కండ్లు లేని నజీర్ ఇల్లు కూలిపోయి రోడ్డుమీదికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న యాలాల ఏంపీవో మంగళవారం మసీదులో తల దాచుకుంటున్న నజీర్ కుటుంబాన్ని పరామర్శించారు. నజీర్ బాధపడుతున్న తీరును ఆయన దీనవస్థితి నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని యాలాల ఎంపిఓ పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ద్వారా అందించవలసిన సహకారాన్ని అందజేస్తామని ఎంపీఓ యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలాల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.

## రాయికల్ మండల్ భూపతిపూర్ ఆలయానికి మైక్ సెట్ బహూకరణ



**రాయికల్ రురల్ ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ భూపతిపూర్ గ్రామంలోని నక్కలగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామానికి చెందిన పోతు శంకర్- ఉమ దంపతులు సోమవారం రూ.20 వేల విలువైన మైక్ సెట్ను బహూకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులను సన్మానించారు. ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, వెంకటరమణ, ఆలయ కమిటీ ఛైర్మన్ మహేశ్, చంద్రశేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల్ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ గోదావరి తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. రాయికల్ మండల్ జగన్నాథ్పూర్, నాయకపు గూడెం గ్రామ శివారులోని గోదావరి తీరప్రాంత ప్రజలకు వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. రాయికల్ ఎస్సై సుధీర్ రావు, ఎంపీడీవో చిరంజీవి, మాజీ సర్పంచ్ ఆత్రం విజయ బీర్సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు వినతి పత్రం కార్యదర్శి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై సిఐటియూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం మంగళవారం అందించారు. గత సంవత్సరం నుండి ఎలాంటి పనులు జరగలేదని, బోర్ పాడైతే గ్రామస్తులే బాగు చేసుకున్నారని, వర్షాలకు రోడ్లపై మట్టి పేరుకుపోయి బురదమయంగా మారిందని, వీధి దీపాలు కూడా లేవని సిఐటియూ డివిజన్ కార్యదర్శి రమేష్ తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరితే బడ్జెట్ లేదని కార్యదర్శి చేతులు ఎత్తేస్తున్నారని, ఫోన్ చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు.

## సంగారెడ్డిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్ పర్సన్,ఎస్పీ పాల్గొన్నారు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొని ఫోటో జర్నలిస్టులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఫోటో జర్నలిస్టుల సేవలను వారు కొనియాడారు.

## ఉద్యోగ మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలి

### జహీరాబాద్ పురుషుల ఆవేదన

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాజహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా ప్రతిరోజూ 100 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించే ఉద్యోగ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు. నగదు చెల్లించి టికెట్లు కొనుగోలు చేసే పురుష ప్రయాణికులు, బస్సులలో నిలిచింది ప్రయాణం చేయవలసి వస్తుందని ఈ ఉచిత ప్రయాణం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంగళవారం తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## భవనాసి వాగు దగ్గర సహాయక చర్యలు చేపడుతున్న ఆత్మకూరు తహసిల్దార్ జి.రత్నరాధిక, టౌన్ సిఐ-రాము

**ఆత్మకూరు ఆగస్టు-18 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం నుండి కొత్తపల్లి, కురుకుంద గ్రామాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భవనాసి వాగు వద్ద వరద ఉధ్రుతి పెరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, ప్రజలందరూ సహకరించాలని, ఎవరు కూడా వాగు దాటడానికి ప్రయత్నించకూడదని తహసిల్దార్ జి.రత్న రాధిక, టౌన్ సిఐ- రాము అన్నారు. ఈ సందర్భంగా వారు భవనాసి వాగు దగ్గర సహాయక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పాములపాడు మండలంలోని పసుపు తోటలను పరిశీలించి, వివిధ పంటలకు వచ్చే తెగుళ్ల నివారణ చర్యల గురించి

### రైతులకు అవగాహన కల్పించిన ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిణి - కే.చందన

**పాములపాడు ఆగస్టు 19 రిపబ్లిక్ న్యూస్:-** ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిణి - కే.చందన పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో ఉన్న పసుపు తోటలని పరిశీలించి, వివిధ పంటలకు వచ్చే తెగుళ్ల నివారణకు ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, ఏఏ మందులు వాడాలి అనే విశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిణి– కే.చందన రైతులకు అవగాహన కల్పిస్తూ వర్షాల కారణంగా పంట నష్టాలను నివారించుకోవడానికి (19–19–19) 5 గ్రాములు లీటర్ నీటిలో చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆకుమచ్చ, కుళ్ళు రోగం రాకుండా కార్బెండజిమ్ ఒక గ్రాము లీటన్నిటికి చొప్పున లేదా మాంకోజెబ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి,మొక్క మొదల దగ్గర పోసుకోవాలని, మరియు పిచికారి చేసుకోవాలన్నారు. మిరప మరియు కూరగాయ పంటలు అధిక వర్షాలకు గురైనప్పుడు ముందుగా పొలం లోంచి అధిక నీటిని పంపించి వేయాలి. మొక్కలు వాలిపోకుండా వాటిని నిలబెట్టి తిరిగి మట్టిని ఎగదోయాలన్నారు. వాలిపోయిన మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాములు యూరియా చొప్పున కలిపి, వారానికి రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. బ్యాక్టీరియా మరియు ఆకుమచ్చు తెగుళ్లు ఆశించకుండా ఉండడానికి 10 లీటర్ల నీటికి రెండు గ్రాముల స్ట్రెప్టో సైక్లిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందులని కలిపి, ఆ ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. ఉల్లి పంటలో నారు నాటిన 75 రోజుల తర్వాత మాలిక్ హైడ్రసైడ్ మందును 2.5 గ్రాములు లీటర్లు చొప్పున కలుపుకొని, పిచికారి చేసినట్లయితే, నిలువ వచ్చినప్పుడు మొలకెత్తడం ద్వారా కలిగే నష్టాన్ని నివారించవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ చెట్లలో కూడా నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటికి పంపి వేయాలన్నారు. కుళ్ళు రోగం కనిపిస్తే వెంటనే మాంకోజెబ్ మందును లీటర్ కు 3 గ్రాములు చొప్పున కలిపి, మొక్కలకు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ ముర్తియార్ బాషా, పతాంజలి కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**నందికొట్కూరు,అగష్టు19,(రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు గాంధీ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం నంద్యాల జిల్లా వారి ఆదేశాల మేరకు నందికొట్కూరు మండలంలోని గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యారి విద్యారిని అందరికీ డాక్టర్ అన్వర్ హుస్సేన్ ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ మేనేజర్ నరసింహుడు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు హెచ్ ఐ వి ఎలా అంటే ఏమిటి ? ఎలా వ్యాపిస్తుంది? ఏ విధంగా ఉంటే వ్యాపించదు, ఒక వేళ వస్తే ఏ విధమైన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. అదే విధం గా సోకిన వారి పట్ల వివక్షత చూపకుండా ఉండాలని డ్రగ్స్ మరియు నైతిక విలువలు మీద అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వి. నరసింహుడు , ప్రధాన ఉపాధ్యాయురాలు పి సంతోషమ్మ, మరియు ఓ ఆర్ డబ్ల్యు ఎస్ సరోజమ్మ, మేరీ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు..



## నిస్సార్ అహమ్మద్ ను ఆప్యాయంగా పలికరించిన వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి...



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 19** అన్నమయ్య జిల్లా రాజంపేట విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్.మంగళవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బాలిరెడ్డిగారిపల్లిలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి నిస్సార్ అహమ్మద్ స్వాగతం పలికారు.ఆకేపాటి ఎస్టేట్లో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి తమ్ముడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి చిన్న కుమారుడు ఆకేపాటి సాయి అనురాగ్ రెడ్డి,వర దీక్షిత రెడ్డి వివాహ రిసెప్షన్ లో పాల్గొనడానికి విచ్చేసిన జగన్మోహన్ రెడ్డి ని నిస్సార్ అహమ్మద్ కలిశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ తో మాట్లాడారు.ప్రజలకు చేరువగా చేపట్టిన పార్టీ కార్యక్రమాలపై అభినందించారు. జగన్ ను చూడటానికి నాయకులు, అభిమానులు,ప్రజలు ఎనలేని అభిమానంతో హాజరయ్యారు.

# శ్రీశైలం ఒడియా రాజుల నిత్య అన్నదాన సత్రంలో దేశంలోని వడ్డెర్లందరూ సేవలు పొందవచ్చు

### సత్రం ప్రధాన సలహాదారు , జాతీయ వడ్డెర అభివృద్ధి సంఘం నాయకులు డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు

**పాములపాడు ఆగస్టు 19 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఉన్న అఖిలభారత ఒడియ రాజుల నిత్య అన్నదాన సత్రంలో భారతదేశంలో ఉన్న వడ్డెర్లందరూ సేవలు పొందవచ్చు అని పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామానికి చెందిన సత్రం ప్రధాన సలహాదారు(మేనేజ్మెంట్) డాక్టర్ బత్తుల.సంజీవ రాయుడు అన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఒడియ రాజుల నిత్య అన్నదాన సత్రం ప్రధాన సలహాదారు డాక్టర్ బత్తుల. సంజీరాయుడు మాట్లాడుతూ 1975 వ సంవత్సరంలో స్థాపించబడి ఇప్పటికీ 50 సంవత్సరాలు పూర్తయిందన్నారు. యాత్రికులకు, భక్తులకు , వడ్డెర కులస్తులకు నిరంతర సేవలు అందుతూనే ఉన్నాయి. శ్రీశైలం అన్నదాన సత్రం అభివృద్ధిలో చైర్మన్ గా జరిపిటి.రాములు ప్రధాన భూమిక పోషించారన్నారు. మన కుల చరిత్రలో ఇదొక



మైలురాయి, మనం రాజులం, దానవంతులు అనేదానికి ఇదొక నిదర్శనం, అపోహలు, అపార్థాలు మాని కలిసిమెలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని జాతీయ వడ్డెర అభివృద్ధి సంఘం జాతీయ నాయకులు బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర అనే ప్రాంత, వర్గ భేదం మన మధ్యన వద్దు అని, అందరం కలిసి మెలిసి సమైక్య కృషితోనే సంక్షేమం సాధ్యం అన్నారు. విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, ఎస్టీ సాధన, మైనింగ్ లీజులు, కాంట్రాక్టు పనులలో రిజర్వేషన్లు, కార్పొరేషన్ నిధులు రాబట్టడం, మొదలగునవి మరచి, అంతర్గత సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. మన కుల గురు భగీరథుడు, మన కుల ప్రథమ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్నలను స్ఫూర్తిగా తీసుకొని, ఐకమత్యంతో ముందుకు నడుద్దాం అని వడ్డెర నిత్య అన్నదాన సత్రం ప్రధాన సలహాదారు– డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు కర్నూలు జిల్లా వడిరాజుల సంక్షేమ సంఘం సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చికెన్ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ , కరెంటు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

### . లయన్స్ క్లబ్ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాల ప్రదానం

### - పురస్కార గ్రహీతలు: సుబ్రహ్మణ్యం, శేషాద్రి రెడ్డి, అల్లా బకాష్,జవహర్ - కార్యక్రమ సౌజన్యం: కూర మురళీకృష్ణ ప్రసాద్

**నంద్యాల ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్) :** మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర మురళీకృష్ణ ప్రసాద్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ కార్యాలయంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్లు ఆవుల సుబ్రహ్మణ్యం, బంకా శేషాద్రి రెడ్డి,సయ్యద్ అల్లా బకాష్, కాసిం జవహర్ లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి, డాక్టర్ జి. రవికృష్ణ పాల్గొని మాట్లాడుతూ పురస్కార గ్రహీతలు అనేక సంవత్సరాలుగా ఫోటోగ్రఫీ రంగంలో విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. ఫోటోగ్రఫీ ప్రతి



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కార గ్రహీతలతో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు.

మనిషి జీవితంలో వారి జ్ఞాపకాలను శాశ్వతంగా నిక్షిప్తం చేసే ప్రక్రియ అని ఆ దిశలో ప్రజలతో అవినాభావ సంబంధం ఉన్న వృత్తి ఫ్రోటోగ్రాఫర్లదని అన్నారు. ఫోటోగ్రఫీలో అనేక ఆధునిక పరిణామాలు వచ్చాయని ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్, తదుపరి కలర్ ఫోటోలు, ఫిలిం రీల్, ఇప్పుడు డిజిటలైజేషన్ దశకు చేరుకుందని, ఇప్పుడు ఛాయా చిత్రకారులు చక్కటి గ్రాఫిక్ వర్క్ తో ఫోటోల ఆల్బమ్ అందంగా రూపొందిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర మురళీకృష్ణ ప్రసాద్, సభ్యులు కశెట్టి చంద్రశేఖర్, బాబురావు, పోసిన సుబ్బారావు, ఇమ్మడి రామకృష్ణుడు, యూసుఫ్, పవన్, కిషోర్, మేడా చంద్రశేఖర్,సాయి మనోజ్, రామయ్య, ఫోటోగ్రాఫర్ ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శిశువులకు బలమైన పౌష్టికా హారం అందించాలి

### బలమైన బాలల భవిష్యత్తు దేశానికి భవిష్యత్తు - మంత్రి సంధ్యారాణి






**శ్రీశైలం ఆగస్టు 19( రిపబ్లిక్ న్యూస్) :** లిమంగళవారం శ్రీశైలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కి పుష్పగుచ్చం అందజేసి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆత్మీయ స్వాగతం పలికారునంద్యాల జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖలు మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిటీలు చేపట్టిన కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 6 %×జజూ% ప్రాజెక్టుల పరిధిలో 1663 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా, వీటిలో 1620 ప్రధాన, 43 మినీ అంగన్వాడీలు ఉన్నాయి. 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు, 40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు. బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులు ఉపయోగం పొందారు. గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.బలమైన బాలలే దేశానికి బలమైన భవిష్యత్తు అందిస్తారన్నారు

జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడీల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. (పోషణ వటికాలు, వాటర్ ఫిల్టర్లు, ఎల్ఈడి స్క్రీన్లు).

2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ ఏడాది 157 మంది పిల్లలు రక్షించబడ్డారు, బాల్య వివాహాలు బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు.సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నారు. త్వరలో స్వంత భవన నిర్మాణం ప్రారంభమవుతుంది.“మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి చేస్తున్నాం. మహిళల రక్షణకు, మర్యాదకు కట్టుబడి పని చేస్తున్నాం అన్నారు ఐటీడీఏ ప్రచార వాహనాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్ రాజకుమారి జెండా ఊపి ప్రారంభించారు.

## పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ చేసిన టీడీపీ సీనియర్ నాయకులు ఆర్.జే. వెంకటేష్....



**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 19** ప్రభుత్వ పాఠశాలలకు పి ఫోర్ అమలులో భాగంగా ఎన్నారై రాటకొండ శ్రావణి పాఠశాలలోని పిల్లలకి పుస్తకాలు,జామెంట్రీ బాక్సులు,ప్యాడ్లు,గ్రామ సర్పంచ్ మధు ద్వారా పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున వీరభద్ర కొండ వేణుగోపాల్ శివకృష్ణ పిల్లి రవి తదితరులు పాల్గొన్నారు గుండ్ల బురుజు స్కూల్ నందు ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని భావితరాలలో మంచి స్థాయిలో ఉండాలని అన్నారు.బొంతవారిపల్లి, దిగువమాచిరెడ్డిగారిపల్లి, ఎగువమాచిరెడ్డిగారిపల్లి గ్రామ పాఠశాలలో పంపిణీ చేశారు..

## పోతబోలు గ్రామంలో భూ రికార్డులు పరిశీలించిన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి....

**మదనపల్లి ( రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 19** ఎఫ్ పిఒఎల్ఆర్ (ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) కార్యక్రమం లో భాగంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఈరోజు పోతబోలు గ్రామపంచాయతీ పరిధిలో ల్యాండ్ సర్వేలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లి తహసిల్దార్ ,డిప్యూటీ తహసిల్దార్ గారు,మండల సర్వేయర్,పంచాయతీ %డ% రెవెన్యూ సెక్రటరీ పాల్గొని,గ్రామ ప్రజల సమస్యలను విని రైతులకు తక్షణ పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి గారు మాట్లాడుతూ రైతులందరికీ న్యాయం జరిగేలా భూ రికార్డులను సరిచేసి,రీ-సర్వే చేసి,ఎఫ్ పిఒఎల్ఆర్ రికార్డుల ప్రకారం సమస్యలన్నీ పరిష్కరించే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమమే సరైన వేదిక”అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు....



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



## మున్సిపాలిటీ రిటైర్డ్ ఎంప్లాయ్ పూసపాటి పెద్ద వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన ప్రశాంత్ బాబు



**జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని, రజక బజారు నందు సామినేని కుటుంబ అభిమాని, మున్సిపాలిటీ రిటైర్డ్ ఎంప్లాయ్ పూసపాటి పెద్ద వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మరణించారన్న సమాచారాన్ని తెలుసుకొని వారి స్వగృహంకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయులు యువనాయకులు సామినేని ప్రశాంత్ బాబు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న నందిగామ కంచికచర్ల కానిస్టేబుల్లు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా బాధ్యతలు నిర్వహిస్తూన్న వారికి 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ (ఐఏఎస్) డిసిపి కే జి వి సరిత (ఐపిఎస్) చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కానిస్టేబుల్ ఉత్తమ పురస్కార సేవ అవార్డును అందుకున్న ఎం నాని బాబును నందిగామ ఏసిపి తిలక్ పట్టణ సిఐ వైవిఎల్ నాయుడు ఎస్ఐ 1 వై వి శాతకర్ణి ఎస్సై 2 బి అభిమన్యు కానిస్టేబుల్ ని అభినందించారు. అలాగే 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కంచికచర్ల అగ్నిమాపక కేంద్రం లో లీడింగ్ ఫైర్మన్ గా పని చేస్తున్న ఆర్.నరసింహారావు, హెూంగార్డుగా విధులు నిర్వహి స్తున్న ఎస్ శ్రీనివాస్ లను ప్రశంస పత్రాలతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అభినందనలుతెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి వారు కూడా పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన శానిటరీ ఇన్స్పెక్టర్,శానిటరీ సెక్రటరీల సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి,ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ పురపాలకసంఘ కార్యాలయ ము నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్,శానిటరీ సెక్రటరీల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను, చెత్త సేకరణను ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని పట్టణ ప్రజలకు చెత్త పేరుకు పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పై అవగాహన కల్పిస్తూ ఉండాలని సిబ్బంది పనితీరు ఎప్పటి కప్పుడు మెరుగు పరుస్తూ ఉంచాలని నందిగామను స్వచ్ఛ నందిగామ దిశగా అడుగులు ముందుకు వేద్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కే.దుర్గా ప్రసాద్, సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సృజనాత్మక ఆలోచనలకు రైజ్ ఫర్ యూ

**- విద్యార్థులుకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు, సరికొత్త సృజనాత్మక ఆలోచన లతో ప్రాజెక్టుల రూపకల్పనకు హెచ్సీఎల్ సంస్థ రైజ్ ఫర్ యూ **(RISE4U)** కార్యక్రమం దోహద పడుతుందని. ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశను హెచ్సీఎల్ సంస్థ ప్రతినిధులు కలిశారు. రైజ్ ఫర్ యూ కార్యక్రమానికి సంబంధిం చిన విశిష్టతను వివరించారు. 40 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఫైనలియర్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కలెక్టరేట్లోని వికాస కార్యాలయంలో ( 9849465427) సంప్రదించ వచ్చన్నారు. ఇదేవిధంగా ఈ నెల 12న ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో శాండ్ స్పేస్ టెక్నాలజీకు ఎంపికైన అభ్యర్థులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, మేనేజర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పూసపాటి పెద్ద వెంకటేశ్వర్లు(వెంకన్న) కు నివాళులర్పించిన సామినేని దంపతులు.





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని, రజక బజారు నందు సామినేని కుటుంబ అభిమాని, జగ్గయ్యపేట మున్సిపాలిటీ రిటైర్డ్ ఎంప్లాయ్ పూసపాటి పెద్ద వెంకటేశ్వర్లు (వెంకన్న) ఆకస్మిక మరణానికి చింతిస్తూ వారి స్వగృహమునకు వెళ్ళి వారి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలభాను. అనంతరం సామినేని ఉదయభాను పూసపాటి వెంకన్న అంతిమ యాత్రలో పాల్గొని వారి పాడే మోసి వారికి ఘనంగా నివాళులర్పించారు.

## సీఎం సహాయనిధి నుంచి రాచమల్లు నాగేశ్వరరావు కు

# 2.5 లక్షల ఎల్ఓసీ మంజూరు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం చందాపురం గ్రామానికి చెందిన రాచమల్లు నాగేశ్వరరావు గుండెపోటు సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయనకు వైద్య సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2,50,000/- లక్షల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. ఈ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో కూటమి నేతల సమక్షంలో నాగేశ్వరరావు కు అందజేశారు. నాగేశ్వరరావు గుండెపోటు కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలతో సతమత మవుతున్న సమయంలో, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని గమనించిన తంగిరాల సౌమ్య, వారి వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు సిఫార్సు లేఖ రాశారు. దీనికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం, వెంటనే రూ. 2,50,000/- లక్షల ఎల్ఓసీని మంజూరు చేసింది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. నాగేశ్వరరావు వైద్య చికిత్సకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాం. కూటమి నేతల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్క రించడానికి మేము ఎల్లప్పుడూ ముందుంటాం," అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానికప్రజాప్రతినిధులు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సహాయం అందించినందుకు నాగేశ్వరరావు కుటుంబం ముఖ్యమంత్రి, తంగిరాల సౌమ్య కు కూటమి నేతలకుకృతజ్ఞతలు తెలిపింది. ఈ ఆర్థిక సహాయం నాగేశ్వరరావు చికిత్సకు గణ నీయమైన ఊతమిచ్చి, వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## 23న కె వి ఆర్ కాలేజ్ నందిగామ లో మెగా జాబ్ మేళా

**పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య -ఎస్ఎస్సీ నుంచి బీటెక్, పీజీ వరకు ఉద్యోగావకాశాలకు వేదిక**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి,ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ, కె వి ఆర్ కాలేజీ ప్రాంగణంలో ఈ నెల 23వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ లింకు **http://naipunyam.ap.gov.in/user-registration** లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్-ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగావకా శాలు కల్పించనున్నట్లు నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరించారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**- ప్రతి చిత్రమూ స్ఫూర్తిదాయకం, సందేశాత్మకం**

**- సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్కుమార్**

**- ఘనంగా 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని వేల కథనాలకు సరిసాటి అని చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసు ల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపం లో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు.
186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటో గ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తి దాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భం లోనూ ఓ ప్రత్యేక కోణం తారస పడుతుందని. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టు కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటుంద న్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటున్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్కుమార్ అన్నారు.

**ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఫొటో జర్నలిస్టులు:లికలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవు తున్నాయని. ఈ క్రమంలో ఫొటో




జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటో గ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేత లుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్లను సత్కరించారు.

## ఈనెల 20వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం


**: జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు19 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ రూరల్ ఎనికేపాడు సోనోవిజన్ సమీపంలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో చేసిన ఏర్పాట్లను మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 20వతేదీ బుధవారం ఉదయం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుంద న్నారు. ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, తదితరులు పాల్గొనడం జరుగుతుంద న్నారు. ఈ నేపథ్యంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్లు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో, సిలికాన్ వ్యాలీ తరహా ఇకోసిస్టమ్ను సృష్టించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%=×ఽ%) లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నం, అనంతపూర్, తిరుపతి వంటి నగరాలతో పాటు విజయవాడ ఒక కీలక కేంద్రంగా ఎంపికైందన్నారు. ఈ సెంటర్ లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని, సెంటర్ లో ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.

## ప్యాక్స్ సీఓ లపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇచ్చిన జన సమితి నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డిఏఓ చత్రు నాయక్ ని కలిసి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ మండలంలోని పాక్స్ షాప్ ల లో పనిచేసే సిఓ ల పై చర్యలు తీసుకొని మార్చాలని, వినతిపత్రం అందజేసిన నాయకులు, వెంటనే స్పందించిన డిఏఓ, ఏడి కి ఫోన్ చేసి కోటపల్లి, చెన్నూర్ మండలంలోని సిఓ లో ను తక్షణమే మార్చమని చెప్పారు. అలాగే అన్ని మండలాల్లో పాక్స్ షాపులలో అధిక ధరలకు యూరియాను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోని, రైతుల సమస్యలను పరిష్కరించి, రైతులకి న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలి ప్రవీణ్ కుమార్ తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు, జుమ్మడి గోపాల్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షేక్ సల్మాన్ పాష, కుమ్మరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత..కేంద్రందే బాధ్యత..!

**...నాలుగు వంతెనల నిర్మాణం...నాకు సంతృప్తినిచ్చింది..! ..బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించ**

**... పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు ...మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**రాయికల్ పట్టణం. ఆగస్టు 19.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఈరోజు జరిగిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90% తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల



మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మునూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,చింతల పెల్లి గంగారెడ్డి,బత్తిని నాగరాజు, నరసింహారెడ్డి,ఏలేటి రాజేందర్,రాజీవ్,జలపతి రెడ్డి, ఉప్పు లక్ష్మణ్,రాజారెడ్డి,మసుద్,బొద్దుల శివ,రాజేష్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించాలి

**ప్రజల ప్రాణాల పరిరక్షణ లక్ష్యంగా పని చేద్దాం**

**విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 19 (రిపబ్లిక్ న్యూస్)** విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించి ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా పని చూద్దాం అని విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్ అన్నారు. మంగళ వారం కోరుట్ల పట్టణంలో వినాయక ఉత్సవాల శోభయాత్ర వెంబడి ఉన్న విద్యుత్ లైన్లను విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్ పరిశీలించారు. పట్టణంలోని వినాయక విగ్రహాల తయారీ, తరలింపు సమయంలో విద్యుత్ స్థంబాలకు ఏర్పాటు చేసినఅతి తక్కువ ఎత్తులో ఉన్న డిష్, ఇంటర్నెట్ కేబుల్స్ గాంధి రోడ్ లో పోల్ నెంబర్ ఎం-5 పై తొలగించడం జరిగింది. విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా అడ్డుగా ఉన్న కేబుల్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్ 3 రోజులలో సరిచేసుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ప్రమాదాల నివారనే ధ్యేయంగా సిబ్బంది పనిచేస్తున్న వేళ డిష్, ఇంటర్నెట్ కేబుల్స్ అపాయం కలిగిస్తున్నాయని విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్ తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించి ప్రజల ప్రాణాల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న విద్యుత్ అధికారులకు సహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయక నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ లైన్ల కింద మండపాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ కోరుట్ల, మెట్ పల్లి ఏడిఈలు రఘుపతి, మనోహర్, కోరుట్ల ఏఈలు శ్యామ్, సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

# ఆశ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**కనీస వేతనం 18వేలు పెంచి వెంటనే ఇవ్వాలి - సిఐటియు నాయకుల డిమాండ్.**

**యాలాల ఆగస్టు 19(రిపబ్లిక్ న్యూస్)**
ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం 18000 లకు పెంచాలని సిఐటియు యాలాల మండల నాయకులు డిమాండ్ చేశారు.
మంగళవారం యాలాల మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు సిఐటియు నాయకులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం మెడికల్ అధికారిని కి వినతిపత్రం ఇచ్చారు.
ఈ సందర్బంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ఆశ వర్కర్స్ కు వేతనలు పెండింగ్ లో ఉండడం మూలంగా కుటుంబాలు తీవ్రమైన





ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.
ప్రభుత్వం గత ఎన్నికల సందర్బంగా ఆశ వర్కర్స్ హామీ ఇచ్చిన ప్రకారం పనికి తగిన వేతనం అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 18వేలు చెల్లించాలని,పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా నాయకులు యు.బుగ్గప్ప, ఉప్పలి మల్కయ్య మరియు ఆశ వర్కర్స్ శశికళ, అలవేలు, లలిత, శివలీల, కవిత, అనిత, సుమలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ యానాది కాలనీ ని సందర్శించిన చిత్తూరు డివిజన్ విజిలన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబెర్ కుమార్







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 19 ఆగష్టు ( రిపబ్లిక్ న్యూస్ ):** ఈ రోజు చిత్తూర్ జిల్లా చిత్తూర్ రూరల్ మండలం,మాపాక్షి పంచాయతీ,శేషాపురం గ్రామం సమీపంలోని గాంధీ యానది కాలనీని చిత్తూర్ డివిజన్ నూతనంగా ఎన్నుకోబడ్డ %ంఎ/ర్% అట్రోసిటీస్ డివిజన్ విజిలన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు కుమార్ రిపబ్లిక్ మీడియా మిత్రులు పార్ధ సారథి మరియు దేవన్ తో కలిసి గాంధీ యానది కాలనీ ప్రజల సమస్యలను తెలుసుకొనే నిమిత్తం గ్రామాన్ని సందర్శించడం జరిగింది, ఈ సందర్శనలో గ్రామాంలో ప్రజలు వారి సమస్యలుని డి. వి. ఎం. సి. మెంబెర్ కుమార్ తో తెలుపుతూ తాము తరచు బ్రతుకు తేరువు కోసం సంచార జీవనం సాగిస్తునందున్న, తమలో చాలా మందికి కనీసం ఆధార్ కార్డులో పేర్లు నమోదు కాకుండా ఆధార్ కార్డుడే లేకుండా ఉన్నారనే విషయన్ని విన్నవించుకున్నారు ,చాలా కుటుంబాలలో నూతనంగా పెళ్లి అయిన జంటలకి పిల్లలు కలిగి మరో కుటుంబంగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ ఇల్లు మంజూరు కాకుండా వున్నది అని తెలుపుతూ వారు ఇంకాను గుడిశలలో దుర్భర జీవితం సాగిస్తుండడం గమనార్హం,తమ గ్రామానికి ప్రభుత్వం కట్టించిన వాటర్ ట్యాంక్ చాలా పాతబడి పోయిందంటూ అది నీరు నిలుపుకొనే సామర్ధ్యం లేకుండా కారుతున్నందున, ప్రభుత్వం తమకు కొత్త ట్యాంక్ కట్టించదానికి దివిఎంసి కుమార్ కృషి చెయ్యాలంటూ విన్నవించుకున్నారు, అనంతరం ఈ సమస్యలంటిని కుమార్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారికి గ్రామస్థులకు అర్జీ ద్వారా తెలిపారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మక గాంధీ అసుపత్రి లో అకస్మీక పర్యటన చేసారు.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
ఈ పర్యటన లో గాంధీ అసుపత్రి లో అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. అసుపత్రి కి వచ్చిన రోగులతో అప్యాయంగా మాట్లాడారు. అసుపత్రి లో అందిస్తున్న చికిత్స లపై రోగులను , వారి వెంట వచ్చిన సహాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, గాంధీ అసుపత్రి పనితీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో గాంధీ అసుపత్రిలో ఐవిఎఫ్ , ఐయుఐ సేవల బలోపేతం పై చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసుపత్రులలో ఐవిఎఫ్ , ఐయుఐ సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే, గాంధీ అసుపత్రిలో ఉన్న సిటి స్కాన్,ఎంఆర్ఐ స్కాన్ లతో పాటు ఇతర హెల్త్ ఎక్యూప్మమెంట్ ను పూర్తి స్థాయిలో వినియేగంలోకి తేవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను అదేశించారు. హెల్త్ ఎక్యూప్ మెంట్ ను పూర్తి స్థాయిలో మరమత్తులు



చేసేందుకు %ూవీఖ% (ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ ) ను ఏర్పాటు చేసుకొని %ు+మీా×ణజ% ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అధికారులను అదేశించారు. అసుపత్రిలో శానిటేషన్ సమస్య , డ్రైనేజీ సమస్య పరిష్కరానికి ఎస్టిపి లను ఏర్పాటు చేయాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రిలో అన్ని అపరేషన్ థియోటర్లు ఒకే చోట ఉండేలా %ూ ు షిఏజూశ్రీవఞ% ఎర్పాటు పై కమీటి నీ నియమించి నివేదిక ను సమర్పించాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రి కి వచ్చే పెషంట్ల సహాయకుల కోసం ప్రస్తుతం ఉన్న షెడ్డు స్థానంలో సిఎస్ఆర్ నిధులతో కోత్తగా 5 అంతస్తుల భవనాన్ని నిర్మించాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రిలో వైద్య సేవల బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి అదేశించారు. వైద్య సేవల అందించటంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు. గాంధీ అసుపత్రిలో ఓపి,ఐపి సర్జరీలు, స్పేషాలిటీ సేవలు, సూపర్ స్పేషాలిటీ సేవలను అందించేందుకు ప్రజా వైద్యాన్ని బలోపేతం చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు.

# ఆలయ భూముల అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోండి

**- స్వలాభం కంటే ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వండి**

**- మూడు జిల్లాల దేవస్థానాల అధికారులతో ఆర్ జే సీ ఆజాద్ సమావేశం**




**మహానంది, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**
దేవస్థానాలకు చెందిన ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆర్ జే సీ చంద్రశేఖర్ ఆజాద్ ఆదేశించారు. మహానందిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలోని ప్రముఖ దేవస్థానాల డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ఈవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి ఆజాద్ మాట్లాడుతూ స్వలాభం కంటే ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గత సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రస్తుతం ఆలయాలకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? వాటి వివరాలు మీ దగ్గర ఉన్నాయా అని ప్రశ్నించారు. చట్ట పరంగా అన్యాక్రాంతం అయిన ఆలయ భూముల వ్యవహారంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ఆయా దేవస్థానాలకు సంబంధించి ఎవరైనా పాత బకాయిలు ఉంటే వసూలు చేయాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆర్ జె సి ఆదేశించారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన భాగ్యం కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఈఓ నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ , మద్దిలేటి స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు , నంద్యాల జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్ , మూడు జిల్లాల్లోని ప్రముఖ ఆలయాల అధికారులు పాల్గొన్నారు.మహానందిలో మూడు జిల్లాల దేవస్థానాల అధికారులతో ఆలయాల భూముల అన్యాక్రాంతం పై నిర్వహిస్తున్న సమావేశానికి వచ్చిన చంద్రశేఖర ఆజాద్ సామాన్య భక్తుడిలా మహానందీశ్వర స్వామి దర్శనానికి వెళ్లారు. ఆయన గుర్తించిన లోపాలపై స్థానిక అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు

# చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

**నాలుగు లక్షలు విలువైన**

**24.5 గ్రాముల బంగారు నగలు స్వాధీనం**



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాసింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను మూడవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నాలుగు లక్షల విలువైన 24.5 గ్రాముల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మూడవ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ శాంతి లాల్ నిందితుల వివరాలను వెల్లడించారు.కంభం నాగార్జున (25) అనంతపురం విజయనగర కాలనీలో నివాసం ఉన్నాడు. భోజ నోల వరప్రసాద్ (31)కదిరి ఎరుకల కాలనీలో నివాసమున్నాడు. కంభం నాగార్జున ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి మద్యం సేవించడం పేకాట ఆడడం తదితర వ్యసనాలు ఉండడం వల్ల ఎక్కువ అప్పులు చేసుకున్నాడు. వ్యసనాలు తీర్చుకునేందుకు ఆటో నడుపుతూ వచ్చిన డబ్బులు సమకూరేది కాదు. అందువల్ల ఈ క్రమంలోనే తన చిన్ననాటి స్నేహితుడు భోజనోల వరప్రసాదను అనంతపురం పిలిపించుకుని చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసి సులువుగా డబ్బు సంపాదించవచ్చు అని పథకం వేశారు. ఈ ఏడాది జూన్ 21న నేషనల్ పార్క్ ఎదురుగా స్కూటీ పై ఇద్దరు మహిళలు వెళుతుండగా గమనించివారిని అనుసరించారు. వీరిద్దరూ ద్విచక్ర వాహనం పై వెంబడించి పోయి స్కూటీ నడుపుతున్న ఆమెతో స్కూటీ వెనకాల చక్రానికి గాలి తగ్గిందని చెప్పగానే ఆమె స్కూటీ దిగి వెనక చక్రం వైపు చూస్తూ ఉండగా ఆమె మెడలో ఉన్న బంగారు తాళి బొట్ల చైన్ ను లాక్కొని చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు. మంగళవారం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శాంతి లాల్ కు రాబడిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వారి సిబ్బంది సహాయంతో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిందితులను పట్టుకుని వారి వద్ద నుంచి చోరీకి కాబడిన బంగారు చైను, తాళిబొట్టు, లక్ష్మీకాసును స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.

# మిస్సింగ్ కేసు నమోదు



**మహానంది, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన ఒక మహిళ మిస్సింగ్ (కనబడుటలేదు) అనే సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. తన కోడలు సుధా రాణి అంగటి సరుకులు తీసుకుని వస్తానని చెప్పి 18వ తేదీ బయటికి వెళ్లిందని ఇంతవరకు తిరిగి రాకపోవడంతో 19వ తేదీ ఆ మహిళ మామ గుల్లెన్న తన కోడలు అయిన సుధారాణి కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.